జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 03-04-2025 | పేజీలు: 6

## మిథిలా స్టేడియంలో ప్రతి సెక్టార్‌లో ఎస్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలి

- తలంబ్రాలు పంపిణీ కేంద్రాలను 80కి పెంచాలి
- ప్రతి ఆర్టీసీ బస్సులో కేజీ చొప్పున తలంబ్రాలు అందించాలి
- పారిశుద్యం, తాగునీరు కొరత లేకుండా చూడాలి
- శ్రీరామనవమి సమీక్ష సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్

2లో




- పబ్లిక్ గా తోలుతున్నా పట్టుకోలేని అధికారులదా?
- పట్టుకుంటే ఒరిగిపోయేదేముంది అంటున్న యజమానులదా....?
- నిరంతరాయంగా ఆగని అక్రమ తోలకాలు?
- మమ్మల్ని పట్టుకునేది ఎవరు? ట్రాక్టర్ల యజమానుల ధీమా!
- అధికారుల అండదండలే వారికి శ్రీరామరక్ష?

## ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణాపై
# తప్పు ఎవరిది?

చర్ల ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

మండలంలో అక్రమ తోలకాల ట్రాక్టర్ల దందా కు హద్దులు లేకుండా పోయాయి. గ్రావెల్, మట్టి, ఇసుక, తోలాలంటే చర్ల మండలంలోఉన్నంత అనువైన ప్లేసు జిల్లాలో మరి ఎక్కడ లేదనుకుంటా! ఒకప్పుడు కంకర గాని మట్టి గాని ఇసుక గాని తోలాలంటే ట్రాక్టర్ యజమానులుభయం భయంగా

2లో



## రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

- టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందన
- మంచి ఆలోచనని టీడబ్ల్యూజేఎఫ్ కు కలెక్టర్ అభినందనలు
- అదనపు కలెక్టర్ శ్రీజాకు జాబితా ఇవ్వాల్సిందిగా సూచన

5లో



## మయ్యను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమీషనర్

**భద్రాచలం, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఈ.శ్రీధర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే లక్ష్మీతాయారు ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీధర్ కు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అలాగే దేవనాద జీయర్ స్వామి వారు శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణాపై తప్పు ఎవరిది?

**మొదటిపేజీ తరువాయి**

మనుషులతో గుట్టు చప్పుడు కాకుండా పని కానిచ్చేవారు. కానీ ప్రస్తుతం ఆ ఆచారానికి నీళ్లు వదులుతూ తోలితే మాకేమవుతుంది ధైర్యంగా దర్జాగా పురవీధుల్లో 24 గంటలు తోలగల సత్తా ఉన్న యజమానులం మేము అనుకుంటూ ధైర్యంగా జెసిబి లతో పని కానిస్తున్నారంటే వీరి ధైర్యానికి జోహార్లు చెప్పాల్సిందే. ఇంతటి వీరి ధైర్యానికి అసలు కారణం ఏమిటి? వీళ్ళని ఎవరూ పట్టుకోలేరనా? పట్టుకున్న వాహనాలను ఎక్కువసేపు ఆఫీసులో ఉంచలేరనా? పట్టుకున్నా అర్ధ రూపాయి ఖర్చు కాకుండా మా వాహనాలు బయటికి తీసుకు రాగలం అనే ధీమానా? ఏ ధైర్యంతో వీరు ముందుకు సాగుతున్నారో అర్థం అవడం లేదు

**అర్ధరాత్రి అక్రమ ఇసుక తోలకాల్లో బలైపోయిన ఛత్తీస్గడ్ యువకుడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ఫిబ్రవరి 27వ తారీకు రాత్రి జెసిబి పెట్టుకుని సుమారు 5 ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా నూతన భవన నిర్మాణం ముందు అభం శుభం తెలియకుండా నిద్రిస్తున్న చత్తీస్గడ్ యువకుల పైకి ఇసుక ట్రాక్టర్ ఎక్కించగా, ఒక యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలైనట్టు పాఠకులందరికీ విదితమే.

మండలంలో అంత పెద్ద సంఘటన జరిగినా ఏ ఒక్క అక్రమ ఇసుక ట్రాక్టర్ల యజమానుల్లో భయమనేది లేక, నేటికీ యదేచ్ఛగా ప్రతి రోజు తోలకాలు కొనసాగిస్తున్నారంటే వీరికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అక్రమ దందా నిర్వహిస్తున్న ట్రాక్టర్ల పర్మిషన్ ఏమిటి?**

మండలంలోని అధికారులు నిద్రావస్థలో ఉన్నారు అనడానికి కారణం పట్ట పగలు పురవీధుల గుండా ఇసుక ట్రాక్టర్లు రయ్ రయ్ మంటూ తిరుగుతున్నా పట్టించుకోరు గనక, అధికారులు నిద్రలో ఉన్నారో! లేక వారికి కావలసినది దక్కుతుందో...... అర్థం కాక మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ట్రాక్టర్ల యజమానులు అగ్రికల్చర్ పేరుతో ట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని , కమర్షియల్ గా చలామణి అవుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం చలించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం అవడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని, మండలంలో అక్రమంగా కొనసాగుతున్న మట్టి, ఇసుక, గ్రావెల్ తోలకాలను అధికారులు నిరోధించకపోతే ఈ సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉందని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

# మిథిలా స్టేడియంలో ప్రతి సెక్టార్ లో ఎస్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలి



భద్రాచలం, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి ):

ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకంకు వచ్చే భక్తుల కోసం మిథిలా స్టేడియంలో ప్రతి సెక్టార్లో ఎస్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు వేసి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కల్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్లో ఎల్ ఈడీ టీవీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేసే భక్తులకు స్వామి వారి కల్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ భక్తులకు లడ్డూ ప్రసాదంతో పాటు మహాప్రసాదం కూడా అందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్.డబ్ల్యు.ఎస్., వైద్యారోగ్యశాఖ ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. కల్యాణం, పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని అన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను రిస్క్ బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. భద్రాచలం, పర్ణశాలల్లో హెలిప్యాడ్లు, ఏరియా వైద్యశాలలో 24 గంటలు పని చేసే అంబులెన్సుతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కల్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు, బంధువులకు ప్రాధాన్యత ఇవ్వకూడదని విదుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జేసీ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , ఆర్డీవో దామోదర్రావు, దేవస్థానం ఈవో రమాదేవి పాల్గొన్నారు.





# రామయ్యకు కోటిగోటి తలంబ్రాలు అందజేసిన కోరుకొండ భక్త బృందం

భద్రాచలం, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి ):

భద్రాచలంలో ఈ నెల 6న జరిగే శ్రీ సీతారాముల కల్యాణంకు తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షులు కల్యాణం అప్పారావు కోటిగోటి తలంబ్రాలను బుధవారం అందజేశారు. రామనామ సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో కోటిగోటి తలంబ్రాలను భద్రాచలం తీసుకువచ్చి గోదావరి ఒడ్డున కోటి దీపోత్సవం నిర్వహించి బుధవారం ఆలయంలో అధికారులకు అందజేశారు. గత 13 ఏళ్లుగా మొదటి వరి ధాన్యాన్ని భద్రాచలం తీసుకొచ్చి అక్కడ స్వామి వారి ఎదుట పూజలు చేసి కోరుకొండలో స్వామి వారి కోసం కేటాయించిన ఎకరం భూమిలో వరి విత్తనాలను చల్లి పంట పండిస్తున్నారు. దేవతామూర్తుల వేషదారణలతో ఒడ్లను నాటి పంటను పండించి వరికోత కోపిస్తారు. అనంతరం ఆ ధాన్యాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన నాలుగువేల మంది మహిళ భక్తులకు పంపిణీ చేస్తారు. వారు శ్రీరామ నామం జపిస్తూ గోటితో ఒలిచి కోటి తలంబ్రాలను సిద్దం చేసి అనంతరం వాటిని ఒక చోటకు చేర్చి ఒడ్లను భద్రాచలం రామాలయంలో ప్రతిఏటా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.



# భవనం కూలిన ప్రదేశాన్ని పరిశీలించిన అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి

**విపత్తులను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి**

భద్రాచలం, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి ):



భద్రాచలంలో ఇటీవల కూలిన ఆరు అంతస్తుల భవనంను రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి బుధవారం పరిశీలించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతికుమార్ తో కలిసి సంఘటన ప్రదేశంలో రెస్క్యూ చేసిన విధానంను అడిగి తెలుసుకున్నారు. అలాగే క్షతగాత్రుల గురించి వివరాలు అడిగారు. ఈ సమయంలో రెస్క్యూ సిబ్బందిన డీజీ అభినందించారు. వేసవి కాలంలో ఎలాంటి ప్రమాదం వచ్చినా సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయం అందించాలని కోరారు. అనంతరం అగ్నిమాపక శాఖ కార్యాలయంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్ కుమార్, సీఐ బరపాటి రమేష్, భద్రాచలం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్, వినోద్, నవీన్ పాల్గొన్నారు.

# తప్పుడు జీవోలతో వేదిస్తున్న మతతత్వ పార్టీ నేతలు



**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:**

ఎస్సీ, ఎస్టీలపై వాట్సప్ గ్రూపులలో మెసేజ్ లు పెడుతూ తప్పుడు జీవోలతో కొంతమంది మతతత్వ పార్టీల నేతలు వేధిస్తున్నారని టియంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ మత పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయ విచారణ జరిపించాలని కోరారు. భారతదేశంలో యదేచ్ఛగా మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశ ప్రజలపై జరుగుతున్న మారణ హోమంపై సుప్రీంకోర్టు, ఆయా రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఉద్యమంలో రాజ్యాంగ సృష్టికర్త భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేరని, అవమానపరిచే మధుతత్వ రాజకీయ పార్టీలకు పరాభవం తప్పదని హెచ్చరించారు.

# ముువ్వాను కలిసిన మాజీ కౌన్సిలర్



**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:**

ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం ఇల్లందులో జరిగిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన టిజి ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబును మాజీ 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను హరించి వేస్తున్నారని పేర్కొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్ :

**కోదాడ ఏప్రిల్ 02**

ఈరోజు ఉదయం కోదాడ బస్టాండ్లో 10 గంటలకు నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన %+%.మహేష్ అనే ప్రయాణికుడు ఖమ్మం వెళ్లడానికి ఆర్టీసీ బస్టాండ్ కు వచ్చి బస్సు కొరకు వేచిచూసే క్రమంలో బస్టాండ్ లో తన బ్యాగ్ ని మర్చిపోయాడు. దీనిలో 4500/- నగదు, చార్జర్, సామాను ఉన్నవి. అట్టి లగేజీని ఆర్టీసీ కంట్రోలర్ కనుగొని భద్రపరచడం జరిగింది. సాయంత్రం సదరు వ్యక్తి లగేజీ కొరకు వచ్చి కంట్రోలర్ ని అడుగగా నిర్ధారించుకొని బస్టాండ్ లొ డ్యూటీ లొ ఉన్న కానిస్టేబుల్ సమక్షంలో సదరు ప్రయాణికునికి అందజేశారు. దీనికి కోదాడ డిపో యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ఆన్ డ్యూటీ కంట్రోలర్ %+ ఒ% స్వామి, %ఖుఎష% ను డిపో మేనేజర్ %దీ%. శ్రీనివాసరావు గారు అభినందించారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

**✦ ప్రజాస్వామ్య హక్కులను కాలు రాస్తున్న బిజెపి ✦ టిజి ఐడిసి చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే కోరం**





**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీఎస్ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు పిలుపునిచ్చారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ ప్రసంగించాడని పేర్కొన్నారు. ఈ దేశ స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ, కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశారని తెలిపారు..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగానే దేశంలోని పేదరికం, వివక్ష తొలగిపోయాయన్నారు. 10 సంవత్సరాలకు పైగా దేశంలో పాలిస్తున్న బిజెపి ఉన్నత వర్గాల కోసం మాత్రమే పనిచేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ, అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరిస్తున్నదన్నారు. దేశంలోని ధరలు విపరీతంగా పెంచుతూ మరోవైపు ప్రజలపై అన్ని రకాల ఆంక్షలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. అహింస, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుంటూనే రాజ్యాంగ నిర్మాత బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుండి మూడో వార్డు వరకు ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు.

### కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపులో భాగంగా జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఇల్లందుకు తరలివచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు అనసూర్య, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, సైదులు, సదానందం, చిట్టిబాబు, జానీ, ధనుంజయ్, జె. వెంకటేశ్వర్లు, పడిదల నవీన్, వివిధ మండలాల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

### 16వ, వార్డులో బియ్యం పంపిణీ చేసిన మువ్వా

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకంలో భాగంగా 16వ వార్డులో ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.



# వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలకు రుణపడి ఉంటాం

**ఆయిల్ ఫామ్ సబ్సిడీ పెండింగ్ బిల్లులు చెల్లింపు**

**దిగుమతి సుంకం పెంచడం వల్లే ఆయిల్ ఫామ్ కు మంచి రేటు....**

**ఆలపాటి రామచంద్ర ప్రసాద్.... తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు**

**అశ్వారావుపేట, ఏప్రిల్ 02, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తూ, వారు ఆర్థికంగా నిలబడేందుకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పామాయిల్ రైతు సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 మార్చి నుండి 2025 మార్చి వరకు నాలుగు సంవత్సరాలుగా ఆయిల్ ఫామ్ రైతులకు పెండింగ్ లో ఉన్న సబ్సిడీ బిల్లుల విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన అధికారులతో మాట్లాడి ఈ సంవత్సరం మార్చి వరకు పూర్తిగా చెల్లించేలా చర్యలు తీసుకున్నారని రైతుల ఖాతాలలో డబ్బులు కూడా జమ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వ్యవసాయ శాఖ మంత్రితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడి దిగుమతి సుంకం



పెంచడం వల్లే ఈరోజు ఆయిల్ ఫామ్ రైతులకు టన్నుకు రూ .21 వెయ్యి వస్తుందన్నారు. దిగుమతి సుంకం పెంచడంలో తుమ్మల నాగేశ్వరరావు కృషిని మరువలేమన్నారు. రైతు ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలన్న తలంపుతో విధులు నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా రైతు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సీతారామస్వామి, శీమకుర్తి వెంకటేశ్వరరావు, మొగళ్లపు చెన్నకేశవరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆయిల్ ఫామ్ రికవరీ శాతం బావుంది

**వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల ఉండటం ఆయిల్ ఫామ్ రైతుల అదృష్టం**

**గత వైసిపి ప్రభుత్వంలో ఇక్కడి రైతులకు అందిన మాదిరిగానే మాకు రేటు ఇచ్చారు..**

**బొబ్బా వీర రాఘవరావు... ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు**

**అశ్వారావుపేట, ఏప్రిల్ 02, ప్రజాజ్యోతి:**

ఆంధ్ర ప్రదేశ్ తో పోల్చి చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ రికవరీ శాతం చాలా బాగుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షుడు బొబ్బ వీర రాఘవరావు అన్నారు. బుధవారం పామాయిల్ ఫ్యాక్టరీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పామాయిల్ రైతు సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై ప్రతి చోటా వినతి పత్రాలు అందించామని పత్తిపాడు లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ఇచ్చిన మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లోను ఆయిల్ ఫామ్ రైతులకు ధర ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రిని కలవగా ఆయన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడరని ,ఆయన హామీ ఇచ్చామని తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లో కూడా రేటు ఇవ్వాల్సిందిగా తెలిపారన్నారు. అప్పట్నుంచి 5 సంవత్సరాలు పాటు రికవరీ శాతంతో సంబంధం లేకుండా తెలంగాణలో రైతులకు ఏ రేటు వస్తే ఆంధ్రప్రదేశ్ లోనూ రైతులకు అదే రేటు ఇచ్చారన్నారు. ఇప్పుడు కొలువుతీరిన కొత్త ప్రభుత్వాన్ని కూడా అదే విధంగా అందించేలా కోరేమన్నారు. అందుకు స్పందించిన ప్రభుత్వం రికవరీ శాతం పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి 1వెయ్యి టన్నుల ఫ్రూట్ ను తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తరలించారని తెలిపారు. వ్యవసాయంపై మక్కువ, ఆయిల్ ఫామ్ పై మంచిపట్టున్న తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రి కావడం ఆయిల్ ఫామ్ రైతులు అదృష్టం అన్నారు. తెలంగాణ పక్కనే మేము కూడా ఉండటం వల్ల మీ అదృష్ట ఫలాలు మాకు కూడా చేరుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుసంఘం కార్యదర్శి వంకినేని రంగారావు, ఉపాధ్యక్షులు గద్దమణుగు సత్యనారాయణ (దత్తుడు), గోద్రెజ్ అధ్యక్షులు రామరాజు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా చెక్కు నామినీకి అందజేత

**టేకులపల్లి, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:**

భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ఎస్బిఐ బ్రాంచ్ పరిధిలో తడికెలపూడి గ్రామంలో ఉన్నటువంటి పే పాయింట్ ఎస్బిఐ సిఎస్పి నిర్వాహకుడు మోకాళ్ళ సురేందర్ ఆగస్టు 2024 నెలలో మూతి లక్మయ్యకు పిఎం జెజెబివై భీమా పథకం గురించి వివరంగా చెప్పి భీమ చేయడం జరిగింది. అతనికి అనుకోకుండా ఆరోగ్యం క్షీణించి డిసెంబర్ 2024 లో మరణించడం జరిగింది. సిఎస్పి ఈ విషయాన్ని బ్రాంచ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి బిఎంజెజెబివై భీమా పథకం నామినీగా ఉన్న తన భార్య మూతి లక్ష్మీకి బుధవారం రూ. 2 లక్షల చెక్కును బ్రాంచ్ మేనేజర్ అందించారు. ఇలాంటి ఉదాహరణలు మరెన్నో రోజు నిత్యం మన నిజజీవితంలో జరుగుతున్నాయని, ఈ బీమా పథకాలను ఖాతాదారులకు వివరంగా తెలిపి 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు వరకు పియంజెజెబివై రూ.436, పిఎంఎస్బివై రూ. 20 లాంటి ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని ఖాతాదారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ రాథోడ్, పే పాయింట్ జిల్లా మేనేజర్ బి. కిషోర్, సిఎస్పి నిర్వాహకుడు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత కేటీ కింగ్స్

**టేకులపల్లి, ఏప్రిల్ 02, ప్రజాజ్యోతి:**

మండలంలోని బోడు గ్రామంలో ఎంపీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కొత్తతండ వర్సెస్ మొక్కంపాడు టీం లు ఫైనల్ లో తలపడగ కొత్త తండ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు, గ్రామలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని వారుఅన్నారు.దాదాపు 40 టీంలు రాగ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు ఇవ్వడం జరిగింది.ప్రథమ బహుమతి 1516/ కేటీ కింగ్స్,ద్వితీయ బహుమతి 1016/ మొక్కంపాడు తృతీయ బహుమతి 5016/నైన్ మైల్ గెలుపొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీచర్ బానోత్ రవి, మొక్కంపాడు ఎక్స్ మాజీ ఉపసర్పంచ్ మాలోత్ రాందాస్, బోడు గ్రామపెద్దలు పోతుగంటి వీరభద్రం, యువజన నాయకులు చంద్రశేఖర్. అన్వేష్,సురేష్, రాజబాబు,నిర్వాహకులు ఆర్కె దొర, బీజ్జా రవీందర్, సుభాష్, నరేష్, ప్రకాష్, రెబల్, ఎంకేపి యూత్ పాల్గొన్నారు





# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా చెక్కు నామినీ కి అందజేత

**టేకులపల్లి,ఏప్రిల్02,ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ఎస్బిఐ బ్రాంచ్ పరిధిలో తడికెలపూడి గ్రామంలో ఉన్నటువంటి పే పాయింట్ ఎస్బిఐ సిఎస్పి నిర్వాహకుడు మోకాళ్ళ సురేందర్ ఆగస్టు 2024 నెలలో మూతి లక్మయ్య కి పిఎం జెజెబివై భీమా పథకం గురించి వివరంగా చెప్పి భీమ చేపించడం జరిగింది. అతనికి అనుకోకుండా ఆరోగ్యం క్షీణించి డిసెంబర్ 2024 లో మరణించారు. సిఎస్పి ఈ విషయాన్ని బ్రాంచ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పిఎం జె జె బి వై భీమా పథకం నామినీ గా ఉన్న తన భార్య మూతి లక్ష్మీ కి 2,00,000/- చెక్కు నీ బ్రాంచ్ మేనేజర్ అందించారు. ఇలాంటి ఉదాహరణలు మరెన్నో రోజు నిత్యం మన నిజజీవితంలో జరుగుతున్నాయి.కాబట్టి ఈ బీమా పథకాలను ఖాతాదారులకు వివరంగా తెలిపి 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు వరకు పి ఎం జె జె బి వై రూ.436/- , పి ఎం ఎస్ బి వై రూ. 20/- లాంటి ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని ఖాతాదారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ రాథోర్ పే పాయింట్ జిల్లా మేనేజర్ బి. కిషోర్, సి ఎస్ పి నిర్వాహకుడు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

**ఖమ్మం**

రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి నేతలు సయ్యద్ ఖదీర్ దువ్వా సాగర్ కూరాకుల గోపీ ఆవుల శ్రీనివాస్ వేగినాటి మాధవ్ షేక్ జానీపాషా మధుశ్రీ దేవేందర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు అర్షద్ గణేశ్ ఫయాజ్ జాకీర్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే పోరాటాలు తప్పవు : నోముల భానుచందర్

**టేకులపల్లి, ఏప్రిల్02, ప్రజాజ్యోతి:**



హైదరాబాద్ లోని విద్యార్థులకు ప్రయోగశాలైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విద్యార్థుల పోరాటం తప్పదని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నడిబోడ్డులో ఉన్న సెంటర్ యూనివర్సిటీలో 5000 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.వీళ్ళు రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులుగా ఎదగడం కోసం ఒక ప్రయోగశాలుగా నడుస్తున్న విద్యాలయం అలాంటి విద్యాలయానికి ఆనాడు 2500 ఎకరాలు కేటాయిస్తే ఒక్కొక్క ప్రభుత్వం కొంత అమ్ముకుంటూ వస్తూ చివరికి 1800 ఎకరాలు మిగిలింది. ఈ 1800 ఎకరాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు గెలిచామని గొప్పలు చెప్పుకుంటూ ఇది విద్యార్థుల విజయం అంటూ విర్రవీగిన రేవంత్ రెడ్డి తెల్లారే భూములను కార్పోరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని వారు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెట్లను నరికితే కేసులు పెడుతున్న ప్రభుత్వాలు పదివేలకు పైగా చెట్లు నరుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఎందుకు కేసు నమోదు చేయదో కోర్టులు చెప్పాలని వారు ప్రశ్నించాలని అన్నారు. విద్యార్థుల ప్రయోగశాలైనటువంటి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మేధోసంపత్తి కలిగినటువంటి యూనివర్సిటీగా పేరు ఉన్నది అలాంటి యూనివర్సిటీని విద్యార్థుల మేధస్సును చంపి వేయడం కోసం వారికున్నటువంటి ప్రకృతి వనం లాంటి చెట్లను భూములని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడం తీవ్రం అభ్యంతరమని వారన్నారు భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి విద్యార్థినిలను జైల్లో పెట్టడం లాఠీచార్జి చేయడం దుర్మార్గమని వారు అన్నారు ఉద్యమాలకు నిలయమైన యూనివర్సిటీలు ఆ భూముల కోసం పోరాటం వారి చైతన్యానికి స్పష్టంగా అర్థం పడుతుందని వారు అన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణాలు చేసిన పాలకులు ప్రభుత్వాలు న్యాయమూర్తులు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యాలయాల భూములను అమ్ముతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని వారు అన్నారు. తక్షణమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాని నిలిపివేయాలని లేకపోతే ఉద్యమాలు ఆగవని ఆయన అన్నారు అక్రమంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వాలు కేసుల్ని వెనక్కి తీసుకోవాలని తిరిగి ఆ భూమిని విద్యాలయాలకు అప్పచెప్పాలని ఆ భూములను విద్యాలయాల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని వారు కోరారు. రేపు జరిగే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

# సన్న బియ్యం ప్రారంభోత్సవం

**టేకులపల్లి, ఏప్రిల్02, ప్రజాజ్యోతి:**

మండలంలోని కోయగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చే పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ సన్న బియ్యంను డీలర్లు పక్కదోవ పట్టించొద్దని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. పేదలకు అందించేటువంటి రేషన్ బియ్యం విషయంలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. డీలర్లకు వారికి డీలర్ షిప్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. రేషన్ కార్డుదారులు కూడా బియ్యాన్ని విక్రయించద్దు వారు తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ నిరంతరం రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరం ఉమా, జిసిసి మేనేజర్ నరసింహారావు, తాసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊకె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

